# అఘోరమైన కేసు

"గురో !"

"ఏంటి భద్రం?"?"

"మనం పుస్తకం వొదిలి నెలయ్యింది, గురో. ఆ పుస్తకాలు కొనే ఆయన తక్కెడ బుజానవేసుకుని మూడుసార్లు తిరిగి పోయాడు. కొత్తపుస్తకం వచ్చిందా అని అడుగుతా!"

నేను పెద్దగా హూర్పు విడిచి, "బుర్ర పనిచెయ్యడం లేదు, భద్రం. ఒక్క కేసు—ఒక్క మంచికేసు—వస్తే లక్షపుస్తకాలు కెత్తుగామా ?" అన్నాను.

నిన్న గవరయ్యమావ కనబడి, అల్లుడు సమిన్ను డిటెక్సన్ చెంచాడా లేదా, అని అడిగాడు. దాని వైనం ఇంకా మాకు అంతుజిక్కలేదు మావా, అన్నా. మరి ఈపూట వస్తానన్నాడు."

"ఏమమ్మా, నేను నిన్ను అలింగనం చేసుకొన్నానా ?

"చేసుకోలేమా మరి, ఎందుకండి ఇప్పుడు అబద్ధం ఆడతారు."

"రెండు చేతులతో కౌగలించుకొన్నానా ?"

ఈమాట విని లూసీనవ్వి—"అదేమిటి అల్లా అడుగుతారు. రెండు చేతులతోనూ కౌగలించుకోక, ఒక చేత్తో కౌగలించుకొంటారుటండీ" అని అమె పకపక నవ్వింది.

"అయితే ఆయన నీ మీదికి అల్లాగ వచ్చినప్పుడు నీవు నిలబడే ఉన్నావుటమ్మా, పారిపోవడానికి ప్రయత్నం చేయలేదూ" అని అడిగాడు హోటల్ మేనేజరు.

"చేయకపోవడమేం, పరుగెత్తాను. కాని అయినా నన్ను వదలితేనా. వెంటబడి నేను ఎటువెళ్ళితే అటు నాతో పరుగెత్తి, చివరకు రెండు చేతులతోనూ గట్టిగా నొక్కి పట్టుకొంటే ఆడపిల్లను నేను ఏమీ చేయలేకపోయినాను" అనిచెప్పి లూసీ కళ్ళనీళ్ళు పెట్టుకొన్నది.

అంతా ఆమె మాటలే నమ్మి "రామచంద్రరావుగారూ మీమాటలు ఎవరూ నమ్మరు. ఆమె అడిగినట్లు 500 డాలర్లు ఇచ్చి, ఈ చిక్కులో నుంచి బైటపడండి. ఎందుకొచ్చిన అప్రతిష్ఠ !" అన్నారు.

రామచంద్రరావుగారు ఆ అమ్మాయివంక అసహ్యంగా చూచి, "ఈ పిల్ల కథ బాగా కట్టుకొచ్చింది. కాని అదంతా అబద్ధమని మీకు ఈ క్షణంలో నిరూపిస్తాను. నేను వంటినిండా దుప్పటి కప్పుకొని ఉండడం మీరు గమనించారా—ఎందుకు ఇల్లాగ కప్పుకొన్నానో మీరు ఊహించారా ?" అని అడిగాడు. "బహుశ చలికి అల్లాగ కప్పుకొని ఉంటారు" అన్నారు అక్కడి వాళ్ళు.

రామచంద్రరావు ఆ దుప్పటి తీసేసి—"చూడండి—మీకే తెలుస్తుంది ఆమె చెప్పింది అబద్ధమని!" అన్నాడు.

అక్కడ ఉన్న వాళ్ళంతా ఆశ్చర్యపోయారు. ఆయనకు ఒక కాలు లేదు.

"చూశారా, నాకు కాలు ఒకటి లేదు—నేను ఆమె వెంటపడి పరుగెత్తడం, అబద్ధమని ఇప్పుడైనా నమ్ముతారా?" అన్నాడు.

అందరూ తెల్లబోయినారు. "ఇంతేకాదు, నాకు ఓ చెయ్యి పక్షవాతం వచ్చి పడిపోయింది. ఆమెను కౌగలించుకొనడం నాకు సాధ్యమైన పనికాదు."

లూసీ తెల్లముఖం వేసి, "రామచంద్రరావుగారూ మీరు జమీందారులని తెలిసిన తరువాత ఆశపడి, ఈ కథ కల్పించాను. నాకు అదృష్టం కలిసిరాలేదు. నన్ను క్షమించండి. నాకు మీరు న్యాయంగా ఇయ్యవలసిన ఒక డాలరు కూడా వదలుకొంటాను. నన్ను క్షమించి వదిలేయండి" అని ఆ పిల్ల ప్రాధేయపడ్డది.

"ఏమమ్మా నీవు అన్యాయానికి తలపెట్టావు.—అందుకని నిన్ను చూస్తే అసహ్యం వేస్తున్నది. అంతేకాని నాకు నీమీద కోపంలేదు. నీకు 500 డాలర్లు ఇస్తాను తీసుకుపో—కావాలిగదా," అన్నాడు.

"సరే రానీ. ఆ సయించు గొడవ హంతు తేల్చుదాం."

అంటుండగానే తలుపెవరో తోసినట్టయింది. అన్ని అంగులూ, చెవులకి రింగులూ ఉన్న ఒక ఆడకూతురు గుమ్మంలో నిలబడి, "మీకు హభ్యంతరం లేకపోతే—" అన్నది.

నేను చాపమీద నాపక్కన చోటుచూపిస్తూ, "హబ్యంతరం లేకపోతే—" అన్నా. నా పక్కనొచ్చి కూచున్నది.

''పెద్ద కేసు తెచ్చాను. ఇది మీరే పరిశోధించాలి'' అన్నది.

''హ త్తెరి? కేసే! ఏదీ?'' అన్నాను హుశిక్కిపడి.

''నేను చాకలిపేట గొందిలో ఒక మార్వాడీవద్ద ఉంటున్నాను. మీరు అన్నీ ఇట్టే తెలుసుకునే డిటెక్టివుగనక దాచకుండా చెప్పేస్తాను. నన్ను మార్వాడీ ఉంచుకున్నాడు. నేను పతివ్రతను.''

''అబ్బా, పెద్దకేసే'' అన్నా.

''ఇంతా ఉంది· మా మార్వాడీ ఈమధ్య కొన్ని వజ్రాలుకొని వాటిని కాగితంలోచుట్టి అమ్మకానికి పెట్టాడు. కొందరు కొనటానికి వచ్చారు. కాగితం విప్పకుండా కొంటేనే అమ్మతానన్నాడు మార్వాడీ. మార్వాడీ నమ్మకం మీద ఒకరిద్దరు కొని చచ్చారు. ఆ దెబ్బతో మార్వాడీమీద లోకానికి నమ్మకం పోయింది.''

''చచ్చినవాళ్ళు మార్వాడీమీద కేసు పెట్టారా! డిటెక్టివులను పిలిపించారా?''

''చచ్చినవాళ్ళేం కేసుపెడతారూ? అదీగాక వాళ్ళకెవరూ ఉండి ఉండరు. చెట్లకింద పడుకునే బిచ్చగాళ్ళయి ఉంటారు. తరవాత మా మార్వాడీ ఏం చేశాడంటే మిగిలిన వజ్రాల

పొట్లాలన్నీ తీసుకుపోయి చెత్తగుంటలో వేసేశాడు.''

''మంచి యెరువవుతుంది.''

''వేలకువేలు ఖరీదుచేసే వజ్రాలు ఎరువైతే ఈ రింగులు పెట్టుకు తిరుగుతున్న నా ప్రాణం ఎంత ఉసూరుమంటుందో ఆలోచించండి.''

''పోనీ వాటిని ఏరుకుంటే ?''

''చచ్చిపోతే ?''

''మార్వాడీ వాటిని చేత్తో ముట్టుకోలేదా ?''

''ముట్టుకున్నాడు. పొట్లం విప్పలేదు. విప్పితేనే చస్తారు.''

''అయితే తీసుకొచ్చి ఇనప్పెట్టెలో పెట్టేసుకుంటేసరి. అందులో ఏపాములూ, పురుగులూ ఉన్నా కొద్దిరోజుల్లో చస్తయి. అసలిదంతా ఏమిటని మీ మార్వాడీని అడగరాదూ?''

''మాకు మాటల్లేవు. కేయాస్‌గారూ, మీరే దీన్ని పరిశోధించాలి''

''చెత్తగుంటనా ? హబ్యంతర వేవిటి ? ఏం, భద్రం.''

''లడీ గురో.''

''అయితే నా టాక్సీలో ఎక్కండి.''

''వద్దు వద్దు. దారిలో బోలెడన్ని క్లూలు ఏరుకోవాలి.''

పతివ్రత వెళ్ళిపోయింది.

నేనూ, నా చొక్కా పట్టుకుని భద్రం చాకలిపేటకు బయలుదేరాం కాళ్ళీడ్చుకుంటూ. కొంతదూరం పోయేసరికి మా కాళ్ళకు ఒక తీగ అడ్డం తగిలింది.

''ఇది ఏం తీగె అయుంటుంది భద్రం ?'' అన్నాను.

''యెదకబోయిన తీగె, సందేహవేటి గురో?'' అన్నాడు భద్రం.

''అయితే ఎవరన్నా క్లూలు మాట్లాడుకుంటారేమో విను'' అన్నాను.

''అంటుండగానే మాకు మాటలు వినపడ్డయి. ఒరే చాకలపేట గొందిలో. . . చెత్తగుంట ... వజ్రాల పొట్లాలు... ఎత్తుకొచ్చి ఇయ్యాలి . . . ఈనాం''

''ఈనాం కొట్టేద్దావేటి గురో ?''

''ఈకేసులో నాకు ఒక్క నయాపైసాకూడా వద్దు. దొరక్క దొరక్క కేసు దొరికితే నువు ఈనాం అంటావేవిటి?'' అని భద్రాన్ని మందలించాను.

మాకు క్లూ లిచ్చినవాళ్లు టాక్సీలో బయలుదేరారు. నేను టాక్సీ వెనక పరిగెత్తాను. నావెనక భద్రం పరిగెత్తాడు.

టాక్సీ గొందిలో ఆగింది. మేం చెట్టుకింద ఆగాం. టాక్సీలో మనుషులు చెత్తగుంట లోకి దిగి పొట్లాలు తీసుకుని పైకివచ్చి మళ్ళీ టాక్సీలో బయలుదేరారు. మళ్ళీ మేం వెంట పరిగెత్తాం.

టాక్సీలో ఉన్న మనుషులు తలా ఒక పొట్లం తీసుకోవడం నాకు కొంచెం కనబడింది.

డ్రైవరుకూడా స్టీరింగు పళ్ళతో పట్టుకుని తన పొట్లం విప్పటం సగం కనపడింది. వాళ్ళందరూ పొట్లంవిప్పి ఢామ్మని చచ్చిపోటం పాతికా, పరకా కనపడింది.

టాక్సీ ఆగిపోయింది. మేం శవాల్ని అక్కడే ఉంచి విప్పని పొట్లాలనుంచి పడిన వజ్రాలను తీసుకుందామన్నాడు భద్రం. నేను గట్టిగా కోప్పడ్డాను "మనం డబ్బుకోసం ఈకేసు పట్టామంటే ఆ పతివ్రత ఏమనుకుంటుంది?" అన్నాను.

మార్వాడీ ఇంటికి వెళ్ళాం. మార్వాడీ ఉన్నాడు. పతివ్రతా ఉన్నది, "నీ వజ్రాలు ! ఏవిస్తావు ?" అన్నాను.

"చెత్తగుంటలో పారేసినవి. నయాపయిసా ఇవ్వను." అన్నాడు మార్వాడీ.

ఒకటి విప్పిచూడు. "నకిలీవనుకున్నావు నిజమైనవి" అన్నాను.

మార్వాడీ ఆత్రంగా ఒక పొట్లం విప్పాడు. ఒక్క మెరుపు. అంతే ! మార్వాడీ పైసలా !

"ఆ మెరుపేంటి గురూ ?"

"అసలు మిష్టరీ అదే భద్రం!" అన్నాను.

"నీకింతా తెలీదా అల్లుడా ! అదొక యిదమైన పాము. ఒక మనిసిని కరిసిందంటే దాని యిసంతో మనిసి సస్తాడు. మనిసి యిసానికి అది చసద్ది !"

హాశ్చర్యం! హాశ్చాశ్చర్యం! పతివ్రత ఉండవలసినచోట గవరయ్య మావ కనిపించాడు.

"ఇదంతా ఏంటి. గవరయమావా ?" అన్నాను.

"ఎంమకో ఎన్నడూ కేసు కేసు అనవని పెమాణం చేస్తేగాని నీకు చెప్పేది లేదల్లుడా! నిచ్చేపంగా పుస్తకాలు సద్దుకోక నీ కెందుకంట ఈ ఆరాటం ?" అన్నాడు గవరయ మావ.

అందరమూ ఇంటికి బయలుదేరాం. గవరయమావ కుంటుతూ, "ఆ డిటెక్టి వాయిన్ని తన్నటంలో మోకాలు కాస్త జమికింది... నేను నీకు సవిన్ను వయినవంతా చెబితిని గదా. అంతు ఊక్కలేదన్నావుటేవిటి?" అన్నాడు.

"నాకు ముందు నీ మిస్టరీ ఏవిటో చెప్పు మావా!" అన్నాను.

"ఇదే మరి సవిన్నంటే. అన్నానని కోపంవొద్దు అల్లుడా. నువు డిటెక్టివగా పనికేరావు. ఇది కేసా? వజ్రాలు కాగితంలోచుట్టి అమ్మట వేంది ? కొనే నాకొడుకులు సూడకుండా కొనడ వేంది? ఆ మార్వాడీ ఎవర్ని సంపటానికి పొట్లాల్లో పావుల్ని పెట్టినట్టు? నిచ్చేపవంటి బద్రాడివి పురుద్దిలోకి వస్తావుగందా అనుకుంటే ఈ దిక్కుమాలిన కేసుత్తో వున్న మతికూడా కాలిచేసేసుకుంటుంటివే!"

"కేసు దొరికిన సంతోషంలో ఏహేవీ తట్టలేదు మావా. నీ మిష్టరీ చెప్పవేం?"

"అంతా సవిన్నసుకో! నేనే ఆ పతివ్రతని. దారిలో నీకు యినపడ్డ మాటలుకూడానావే."

"అంతగా ఎట్టా మారావబ్బా! అవుడు కూడా కనిపియలేదే!" అన్నాను హాశ్చర్యంగా.

"ఇదిగో సూడో ! ఎగుజుకిరణాలు యిన్నావా ? యిన్లా ? అది మడిసి మీద యేశా వంటే అస్తిపంజరమై పోతాడు. ఎవికెలుతప్ప ఇంకేవీ ఉండవ్ ! ఓయ్ ! దానిమీద ఐడ్డు కిరణా లేశావనుకో. ఆ అస్తిపంజెరంతో నీ యిష్టవొచ్చిన మడిసిని తయారుచేసుకోవచ్చు. సూడో, మొదట ఎగుజు కిరణాలు మీద పోసేసుకుని అస్తిపంజరమై పోయా!''

"హస్తిపంజరమే ! హబ్బా ! అన్నాను.

''సూడో, ఆమైన మీద కొన్ని ఐడ్డు కిరణాలూ, ఎప్టా కిరణాలూ సప్టా కిరణాలూ యేసుకునున్నా, పతివ్రతగా మారిపోయానన్నమాట !''

''వొండ్రుపుల్ ! వొండ్రుపుల్ ! భద్రం ! సయించు ! సయించు'' అన్నాను.

''గనకా ... అల్లుడా, సయించు మాత్ర వేందనుకున్నావ్ ! రాయి. మంచి నవిన్సు పుస్తకాలురాసి సుద్దించు. మంచి రేటేయ్యవయ్యావ్ అని ఆ కాటా ఆయనతో నే జెబుతాలే!''

గవరయ్యమావ మమ్మల్ని ఇంటిముందు వదలి కుంటు కుంటూ వెళ్ళిపోయినాడు.

ఆలోచిస్తున్నాను.

హేప్టా కిరణాలు ! సప్టాకిరణాలు ! సయించు ! తస్సదియ్యా సయించు ...

ముద్రణ : కొడవటిగంటి కుటుంబరావు కథలు సంపుటి నుంచి,
జయాపబ్లికేషన్స్ : విజయవాడ.